# నిజాం పరిపాలన

**రాజవంశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిజాం నవాబుల కాలం గురించి ప్రశ్నలు రావచ్చు. ఏ నిజాం కాలంలో హైదరాబాద్‌కు 'బ్రిటిష్ రెసిడెంట్లు' 'ప్రధానమంత్రులు' వచ్చారు? ఏ నిజాం కాలంలో భారతదేశానికి గవర్నరు జనరల్స్ వచ్చారు? వంటి ప్రశ్నలు రావొచ్చు. ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలంటే నిజాం రాజవంశ చరిత్రను క్షుణ్నంగా చదవాలి.**

**నిజాం అలీఖాన్ (1762–1803):** రెండో నిజామైన నిజాం అలీ ఖాన్ హైదరాబాద్–దక్కన్ ప్రాంతాన్ని 42 ఏళ్లు పాలించాడు. పరిపాలనా సౌలభ్యం కోసం రాజధానిని ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్‌కు మార్చాడు. అప్పటినుంచి హైదరాబాద్ అసఫ్ జాహీ వంశీయులకు రాజధానిగా మారింది. 1766లో బ్రిటిష్వర్లతో 'సైన్య సహకార పద్ధతి' ఒప్పందం కుదుర్చుకొన్నాడు. ఈ ఒప్పందం ప్రకారం నిజాంకు అవసరమైనప్పుడు ఆంగ్లేయులు సైన్య సహకారం అందిస్తారు. సైన్య సహకారం అవసరం లేనప్పుడు ఆంగ్లేయులు నిజామ్‌కు ఏడాదికి 9 లక్షల రూపాయల కౌలు చెల్లిస్తారు. దీనికి ప్రతిగా శ్రీకాకుళం, ఏలూరు, రాజమండ్రి, గుంటూరు, ఉత్తర సర్కార్లు, ముస్తాఫా ప్రాంతా లను నిజాం నవాబు ఆంగ్లేయులకు ధారాదత్తం చేశాడు. ఈ ఒప్పందం ప్రకారం ఆంగ్లేయులు హైద్రాబాద్‌లో తమ శాశ్వత రాయబారిని 'బ్రిటిష్ రెసిడెంటు' అనే పేరుతో నియమించారు. ఈ ఒడంబడిక ఫలితంగా నిజాం–ఆంగ్లేయుల మధ్య స్నేహ సంబంధాలు బాగా కుదిరాయి.

నిజాం అలీఖాన్ పరిపాలనా కాలంలోనే భారతదేశానికి గవర్నరు జనరల్‌గా వెల్లస్లీ వచ్చాడు. ఈ కాలంలోనే 'కిర్క్ ప్యాట్రిక్స్' బ్రిటిష్ రెసిడెంటుగా హైదరాబాద్ వచ్చాడు. ఇతడు మతం మార్చుకుని నవాబ్ హష్మత్‌జంగ్‌గా మారాడు. నాటి బ్రిటిష్ రెసిడెంటు భవనమే ప్రస్తుత హైదరాబాద్‌లోని ఉమెన్స్ కాలేజీగా మారింది.

గతంలో మైసూరు యుద్ధాల వల్ల నిజాం అలీఖాన్‌కు సంక్రమించిన కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం జిల్లాలను నిజాం నవాబ్ సైన్యం ఖర్చుల కోసం ఆంగ్లేయులకు ధారాదత్తం చేశాడు.

**నవాబ్ సికిందర్ జా (క్రీ.శ. 1803–1829) :** నిజాం అలీఖాన్ మరణానంతరం అతని పెద్ద కుమారుడు 'సికిందర్ జా' అధికారం చేపట్టాడు. ఇతడు అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే మహారాష్ట్రులకు, ఆంగ్లేయులకు మధ్య యుద్ధాలు ప్రారంభమయ్యాయి. ఈ యుద్ధాలలో 'సికిందర్ జా' ఆంగ్లేయులకు సహాయం చేశాడు. దానికి ప్రతిఫలంగా ఆంగ్లేయులు మహారాష్ట్రుల స్వాధీనంలో ఉన్న బీరారు, దౌలతాబాదు, జాల్నా ప్రాంతాలను సికిందర్ జాకు అప్పగించారు. సికిందర్ జాకు ఆంగ్లేయులపై కొంత వ్యతిరేకత ఉన్నా, పరిస్థితుల ననుసరించి, తన తండ్రి ఇంగ్లీషు వారితో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ కొనసాగించాడు. సికిందర్ జా ప్రధానమంత్రిగా 'మీర్ ఆలమ్'ను నియమించుకున్నాడు. ఆ కాలంలో ఇతడు నిర్మించిన చెరువే ప్రస్తుతం మీరాలమ్ చెరువుగా పేరొందింది. మీరాలమ్ మండీ ప్రాంతం కూడా ఇతని పేరుపై ఏర్పడిందే. మీర్ ఆలమ్ ప్రధానమంత్రిగా నిజామ్‌కు, ఆంగ్లేయులకు మధ్య సత్సంబంధాలను పెంపొందించాడు. ఇతడు 1808లో మరణించాడు. అనంతరం మీర్ ఆలమ్ పెద్దకుమారుడు 'నవాబ్ మునీర్–ఉల్–ముల్క్' ప్రధానమంత్రిగా నియమితుయ్యాడు. నవాబు పరిపాలనలో, అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా నిజాం ఇతన్ని కట్టడి చేశాడు. పాలనా వ్యవహారాలన్నింటినీ నవాబుకు ప్రీతిపాత్రుడైన 'రాజాచందూలాల్' చూసుకునేవాడు.

సికిందర్ జా కాలంలో నిజాం సంస్థానంలో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండేవి. అరబ్బు కాంట్రాక్టర్లు, షావుకార్లు, జమీందార్లు సంస్థానానికి పన్నులు ఎగవేశారు. దీంతో ఖజానాకు గండిపడింది. ఈ లోటును పూడ్చడానికి నవాబు అధిక వడ్డీకి అప్పులు చేయాల్సి వచ్చింది. సికిందర్ జా 1823లో విలియమ్ పాల్మర్ అండ్ కో–కంపెనీకి 78 లక్షలు, బ్రిటిష్ కంపెనీకి 28 లక్షలు అప్పు చెల్లించాడు. నాటి బ్రిటిష్ రెసిడెంటు 'హెన్రీ రస్సెల్స్' సైనిక సంస్కరణల పేరుతో నవాబు ఖజానాపై అధిక భారం మోపాడు. హెన్రీ రస్సెల్స్ తర్వాత నిజాం సంస్థానానికి 'బ్రిటిష్ రెసిడెంటు'గా వచ్చిన చార్లెస్ మెట్కాఫ్ సంస్థానంలో పరిస్థితులను చక్కబెట్టడానికి, సైన్యం ఖర్చుల రుణాన్ని తీర్చడానికి, అప్పటి భారతదేశ గవర్నరు జనరల్ వారన్ హేస్టింగ్స్‌తో చర్చలు జరిపి సంస్కరణలు చేపట్టాడు.

సికిందర్ జా కాలంలో బొంబాయి–మద్రాసు వరకూ మంచి రోడ్లు నిర్మితమయ్యాయి. మీరాలమ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో సికిందర్ జా.. బాటసారుల కోసం మసీదులు, సత్రాలు, బావులు నిర్మించాడు. ఆంగ్లేయుల సైన్యం కోసం ప్రత్యేకంగా హుస్సేన్‌సాగర్‌కు అవతల హైదరాబాద్‌కు 5 మైళ్ల దూరంలో, 1829లో 'సికింద్రాబాద్–లష్కర్' పట్టణాన్ని నిర్మించాడు. అదే నేటి సికింద్రాబాద్.

**నవాబు నాసీరుద్దౌలా (1829–1857) :** నవాబ్ సికిందర్ జా మరణానంతరం అతని కుమారుడు నవాబ్ 'నాసీరుద్దౌలా' హైదరాబాద్ సింహాసనం అధిష్టించాడు. ఢిల్లీ చక్రవర్తి ఇతనికి 'ముజఫర్ ఉల్–ముల్క్', 'నిజాముద్దౌలా', 'అరస్తు యే జమాన్' బిరుదులు

SAKSHI

ప్రసాదించాడు. ఇందుకు ప్రతిఫలంగా ఉత్తర హిందూస్థానంలో తన జాగీరుల ఆదాయాన్ని ఢిల్లీ చక్రవర్తికి కానుకగా ఇచ్చాడు. నాసీరుద్దౌలా బ్రిటిష్ రెసిడెంట్లు చెప్పినవిధంగా 'దీవాన్'లు, 'పీష్వా'లను నియమించలేదు. కొన్ని నెలలు ప్రధానమంత్రి లేకుండా రాజ్య పరిపాలనా బాధ్యతలు తానే నిర్వహించాడు. బ్రిటిష్ రెసిడెంట్‌గా 'ఫ్రెజరోలు' నియమితుడయ్యాడు. నాసిరుద్దౌలా కాలంలో 'వారన్ హేస్టింగ్స్, లార్డ్ డల్హౌసీ'లు భారతదేశ గవర్నర్ జనరల్స్‌గా ఉండేవారు. ఇతడు 1839లో ఛాదర్‌ఘాట్ బ్రిడ్జి నిర్మించాడు.

నాసీరుద్దౌలా కాలం నాటికి నిజాం రాజ్యంలో ఆంగ్లేయులపై వ్యతిరేకత బాగా పెరిగింది. అనేక తిరుగుబాట్లు జరిగాయి. వాటన్నింటిని ఆంగ్లేయులు అణచివేశారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉత్తర భారతదేశంలో 1839లో అబ్దుల్ వహాబ్, సయ్యద్ అహమ్మద్ బరేలీల నాయకత్వంలో వహాబీ ఉద్యమం ప్రారంభమైంది. హైదరాబాద్‌లో ఆ ఉద్యమానికి యువరాజ్ 'ముబారిక్-ఉద్దౌలా' నాయకత్వం వహించాడు. 'ముబారిక్-ఉద్దౌలా' సికిందర్ జా సోదరుడు. నిజామ్‌కు, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం సాగింది. ఆంగ్లేయులు ముబారిక్ ఉద్దౌలాను గోల్కొండ కోటలో బంధించారు. చివరకు 1854లో ఖైదీగానే మరణించాడు.

1843లో రాజాచందూలాల్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశాడు. నిజాం ఖజానా పరిస్థితి అప్పటికీ గడ్డుగానే ఉంది. తర్వాత సిరాజ్-ఉల్- ముల్క్ ప్రధానమంత్రి అయ్యాడు. రాజాచందూలాల్ అనుసరించిన విధానాల వల్ల ఆర్థిక పరిస్థితులు అదుపుతప్పి బ్రిటిష్ కంపెనీకి నిజాం బకాయి పడ్డాడు. అప్పటి బ్రిటిష్ రెసిడెంటు 'డేవిడ్‌సన్' సలహాతో నిజాం బీరార్, ఉస్మానాబాదు, రాయచూర్, అంతర్వేది ప్రాంతాలను ఆంగ్లేయులకు ధారాదత్తం చేశాడు. సిరాజ్-ఉల్-ముల్క్ మరణించిన తర్వాత 1853లో సాలార్‌జంగ్ 'తురాబ్ అలీ ఖాన్' ప్రధానమంత్రిగా వచ్చాడు. ఈయనన్నే మొదటి సాలార్‌జంగ్‌గా పేర్కొంటారు. మొదటి సాలార్ జంగ్ 30 ఏళ్ల పాటు ప్రధానమంత్రిగా పనిచేశాడు. మధ్యయుగ భారతదేశ హైదరాబాద్ నగరాన్ని ఆధునిక హైదరాబాద్‌గా తీర్చిదిద్దిన ఘనత ఈయనకే దక్కింది. సంస్థానంలో అనేక నూతన రెవెన్యూ సంస్కరణలు చేపట్టాడు. ఆర్థికంగా కూరుకుపోయిన సంస్థానాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాడు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. పరిపాలనా సౌలభ్యం కోసం క్రీ.శ. 18వ శతాబ్దంలో 'ఔరంగాబాద్' నుంచి హైదరాబాద్‌కు రాజధానిని మార్చిన అసఫ్ జా ఎవరు?**

ఎ) మొదటి అసఫ్ జా చిన్ కిలిచ్ ఖాన్

బి) రెండవ అసఫ్ జా నిజాం అలీఖాన్

సి) మూడవ అసఫ్ జా సికిందర్ జా

డి) నాల్గవ అసఫ్ జా నాసీరుద్దౌలా

**2. బ్రిటిష్ వారితో 1766లో 'సైన్య సహకార పద్ధతి' ఒప్పందాన్ని కుదుర్చుకున్నదెవరు?**

ఎ) నిజాం అలీఖాన్ బి) సికిందర్ జా

సి) నాసీరుద్దౌలా డి) అఫజలుద్దౌలా

**3. 'సికింద్రాబాద్ లష్కర్' అనే నూతన నగరాన్ని నిర్మించిన నవాబ్?**

ఎ) నిజాం అలీఖాన్ బి) నాసీరుద్దౌలా

సి) మీర్ ఉస్మాన్ అలీఖాన్ డి) నవాబ్ సికిందర్ జా

**4. ఏ నిజాం పరిపాలనా కాలంలో 'లార్డ్ వెల్లస్లీ' భారతదేశ గవర్నరు జనరల్‌గా వచ్చాడు?**

ఎ) సికిందర్ జా బి) నిజాం అలీఖాన్

సి) నాసీరుద్దౌలా డి) ఉస్మాన్ అలీఖాన్

**5. హైదరాబాద్‌కు మంచినీటిని సరఫరా చేసే మీరాలం చెరువును ఏ నవాబ్ నిర్మించారు?**

ఎ) సికిందర్ జా బి) నాసీరుద్దౌలా

సి) ఉస్మాన్ అలీఖాన్ డి) మీర్ మహబూబ్ అలీపాషా

**6. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా హైదరాబాద్ రాజ్యంలో వహాబీ ఉద్యమానికి నాయకత్వం వహించిందెవరు?**

ఎ) సికిందర్ జా బి) నిజాం అలీఖాన్

సి) ముబారిక్ ఉద్దౌలా డి) ఎవరూ కాదు

**7. ఏ సంవత్సరంలో మొదటి సాలార్‌జంగ్ 'తురాబ్ అలీఖాన్' నిజాంకు ప్రధానమంత్రిగా నియమితుడయ్యాడు?**

ఎ) 1851 బి) 1848 సి) 1852 డి) 1853

**8. ఫ్రేజర్‌రోలు హైదరాబాద్‌కు బ్రిటిష్ రెసిడెంటుగా ఏ నిజాం కాలంలో వచ్చాడు?**

ఎ) నిజాం-ఉల్-ముల్క్ బి) నిజాం అలీఖాన్

సి) నాసీరుద్దౌలా డి) అఫజులుద్దౌలా

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|---|
| | B | A | D | B | A | C | D | C |

SAKSHI

# సాలర్‌జంగ్ పాలనా సంస్కరణలు

సాలార్‌జంగ్-I హైదరాబాద్ సంస్థానం ప్రధాని పదవిని చేపట్టే నాటికి ఈ సంస్థానం ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండేవి. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి సాలార్‌జంగ్ పలు పరిపాలన, ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టాడు.

## పాలనా సంస్కరణలు..

పాశ్చాత్య విద్య అభ్యసించిన యువకుల్ని ఉద్యోగాలలో నియమించాడు. ప్రధానంగా ఉత్తర భారతదేశంలోని అలీగఢ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు అధిక జీతాలిచ్చి ఉన్నత పదవులు అప్పగించాడు. వడ్డీ వ్యాపారులకు, పఠాన్లకు, అరబ్బులకు భూమిని తాకట్టు పెట్టే పద్ధతిని రద్దు చేశాడు. జిల్లాల్లో రెగ్యులర్ ఉద్యోగుల్ని నియమించాడు. తాలూక్‌దార్ల వ్యవస్థను రద్దు చేసి, వారి స్థానంలో జిల్లా యంత్రాంగాన్ని రెవెన్యూ వసూలుకు నియమించాడు. ఫలితంగా ప్రభుత్వానికి-రైతులకు దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి. రైతుల భూమిని సర్వే సెటిల్‌మెంటు చేయించాడు. భూమి కొలతల ప్రకారం రైతుల నుంచి పన్నులు వసూలు చేయించాడు. రైతు ఎప్పుడైనా తన పంటను అమ్ముకునే అవకాశం కల్పించాడు. 'తక్తమా', 'బట్టా' పద్ధతిని రద్దు చేశాడు. రాజ్యాన్ని 17 రెవెన్యూ జిల్లాలు, 5 ప్రాంతీయ మండలాలుగా విభజించాడు. వేలం ద్వారా భూమిశిస్తును వసూలు చేసేపద్ధతిని రద్దు చేశాడు. 1864లో 'రెవెన్యూ బోర్డును' ఏర్పాటుచేశాడు. దీని ద్వారా 'జిల్లా బందీ' పద్ధతిని(పరిపాలన) ప్రవేశపెట్టాడు. ఇది గొప్ప పరిపాలనా సంస్కరణగా పేరు పొందింది. అరబ్బులు-రొహిల్లాలు-పఠాన్లు స్వాధీనం చేసుకున్న భూముల్ని విడిపించాడు. వారి అధికారాలన్నింటిని రద్దు చేశాడు. తనఖా పెట్టిన అత్యధిక భూముల్ని విడిపించి, రైతులకు భూమిపై హక్కులు కల్పించాడు.

## సెంట్రల్ ట్రెజరీ ఏర్పాటు..

రాజ్యానికి ఆదాయాన్ని భూమిశిస్తు పన్నులు వసూలు నుంచే కాకుండా, వివిధ ఆదాయ మార్గాల ద్వారా రాబట్టే ప్రయత్నం చేశాడు. ఇందులో భాగంగానే అబ్కారీ, స్టాంపు డ్యూటీ, సెంట్రల్ గవర్నమెంటు ట్రెజరీలను ఏర్పాటు చేశాడు. మున్సిపల్ పోలీసు, న్యాయశాఖలను ఏర్పాటు చేశాడు. సాలార్‌జంగ్ రాజధానిలో న్యాయస్థానాల సంఖ్య పెంచాడు. ప్రతి జిల్లాలో ఒక ప్రధాన న్యాయమూర్తిని, ఒక మున్సిఫ్‌ను నియమించాడు. నిజాం రాజ్యంలో మొదటిసారిగా సెంట్రల్ ట్రెజరీ ఏర్పాటుచేసి, ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందే ఏర్పాటు చేశాడు. తపాలా, ముద్రణ, సర్వే-సెటిల్‌మెంటు, పీడబ్ల్యూడీ, అటవీ, విద్య, వైద్య ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేశాడు. వీటికి కార్యదర్శులను(Secretaries) ఏర్పాటు చేసి, వారిని 'అసిస్టెంట్ మినిస్టర్స్' (సాదర్-ఉల్-ముహమ్‌లు) కింద పనిచేసేలా చూశాడు. రాజ్యంలో కరెన్సీని ప్రవేశపెట్టాడు. నిర్లక్ష్యంగా వ్యవహరించే రెవెన్యూ, సివిల్, మిలిటరీ ఉద్యోగులను కఠినంగా శిక్షించాడు.

1882లో రెవెన్యూ బోర్డు, న్యాయశాఖలను పునర్వ్యవస్థీకరించాడు. అప్పిలేట్ కోర్టులను ఏర్పాటు చేశాడు. 1873లో నిజాం రాజ్యంలో మొట్టమొదటి ఆంగ్ల పాఠశాల(మదరసా-అలియా) ఏర్పాటు చేశాడు. 1880లో హైదరాబాద్ కాలేజీని ఏర్పాటుచేశాడు. ఈ రెండింటి అనుసంధానంతోనే 1886లో 'నిజాం కళాశాల' రూపుదిద్దుకుంది. దీన్ని మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా చేర్చాడు. ఇదే సంవత్సరంలో 'ఔరంగాబాద్' ఆర్ట్స్ కళాశాలను ప్రారంభించాడు. 1870లో ఇంజినీరింగ్ కళాశాల, 1880లో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ (D.P.I) ఏర్పాటు చేశాడు. పారశీక భాషకు బదులు 'ఉర్దూని' అధికార భాషగా చేశాడు. 1853-54లో దార్- ఉల్-ఉలూం అనే ఓరియెంటల్ కాలేజీని ఏర్పాటు చేశాడు. 1852లో ఆంగ్లేయులకు ధారదత్తం అయిన బీరారును 1869లో తిరిగి నిజాం రాజ్యంలో కలిపాడు. 1854లో సాలార్‌జంగ్-I ఒక వితంతువును పెళ్లి చేసుకున్నాడు.

## ఆంగ్లేయులకు సహాయకారిగా

ఐదో నిజాం 'అఫ్జల్ ఉద్దౌలా' కాలంలో 'హైదరాబాద్ బ్రిటిషు రెసిడెన్సీ'పై దాడి జరిగింది. ఈ కాలంలోనే భారత జాతీయోద్యమం ఊపందుకుంది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ కాలంలో ఔరంగాబాద్-హైదరాబాద్‌లలో దాడులు జరిగాయి. 1857లో అల్లాఉద్దీన్, ఆఫ్ఘన్ వీరుడు తుర్రేబాజ్‌ఖాన్‌ల నాయకత్వంలో హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెన్సీపై జరిగిన దాడిని సాలార్‌జంగ్-I అణిచివేశాడు. 'తుర్రేబాజ్ ఖాన్' తుపాకీ గుండుకు బలయ్యాడు. 'అల్లాఉద్దీన్'ను అండమాన్ జైలుకు పంపించారు. ఈ విధంగా ఆంగ్లేయులకు సహకరించి, వారి విశ్వాసాన్ని చూరగొన్నాడు. నాటి హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెంట్ సాలార్‌జంగ్‌ను ప్రశంసలతో ముంచెత్తాడు. బ్రిటిషు ప్రభుత్వం సాలార్‌జంగ్‌కు కానుకగా లక్ష రూపాయలు బహూకరించింది. గతంలో నిజాం నవాబు బాకీ పడిన 50 లక్షల అప్పును రద్దు చేసింది. దీంతోపాటు రాయచూర్, నల్‌దుర్గ్, షోరాపూర్ ప్రాంతాలను బ్రిటిషువారు నవాబుకు తిరిగి దఖలు పరిచారు. అదేసమయంలో హైదరాబాద్ రాష్ట్రంలోని ముస్లింలు మాత్రం సాలార్‌జంగ్‌పై కొంత వ్యతిరేకత చూపించారు. సాలార్‌జంగ్ తాను చేపట్టిన సంస్కరణల అమలులో కఠినంగా వ్యవహరించడంతో అతనిపై 12 సార్లు హత్యా ప్రయత్నాలు జరిగాయి. 1859లో హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెంటు డేవిడ్‌సన్,

SAKSHI

సాలార్‌జంగ్‌పై దాడి జరిగింది.

## ప్రశంసలు..

1857లో ఈస్టిండియా కంపెనీ రద్దయింది. బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం విక్టోరియా రాణీ ఆధీనంలోకి వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం 1871లో సాలార్‌జంగ్‌కు 'నైట్ గ్రాండ్ కమాండర్ ఆఫ్ ద స్టార్ ఆఫ్ ఇండియా' అనే బిరుదు ఇచ్చింది. 'ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం డి.సి.ఎల్. డిగ్రీతో ఇతన్ని సత్కరించింది. 'ఫ్రీడమ్ ఆఫ్ ద సిటీ ఆఫ్ లండన్' కార్పొరేషన్ సాలార్‌జంగ్‌ను లండన్‌లో సన్మానించింది. 1859లో బ్రిటిషు గవర్నరు జనరల్ 'లార్డ్ కానింగ్' 5వ నిజాం అఫ్జల్ ఉద్దౌలాకు రాసిన ఉత్తరంలో.. 'సాలార్‌జంగ్ చేసిన సేవలు వెలకట్టలేనివి' అని ప్రశంసించాడు.

సాలార్‌జంగ్ 'ముల్కీ-నాన్ ముల్కీల' సమస్యకు మూలకారకుడయ్యాడు. సాలార్‌జంగ్ నియమించిన ఉత్తర భారత అధికారులు దక్కనులో ఉన్న సివిల్ ఉద్యోగులపై అధికారం చెలాయించడం మొదలుపెట్టారు. దీన్ని దక్కను సివిల్ ఆఫీసర్లు (హిందువులు) తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా దక్కన్ ప్రాంతంలో ఉన్న ముస్లిలు సైతం ఉత్తరాది అధికారులతో కలిసిమెలిసి ఉండలేకపోయారు. ఈ పరిస్థితులే 1884లో ఉద్యమం రూపం దాల్చాయి. 1930 నాటికి ముల్కీ తీవ్ర ఉద్యమంగా రూపుదిద్దుకుంది. 1968-69లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నాటి ముల్కీ ఉద్యమమే స్ఫూర్తి.

## సాంస్కృతిక సేవలు

సాలార్‌జంగ్ అరబిక్, పారశీక, ఉర్దూ భాషలను ప్రోత్సహించాడు. అతి ప్రాచీనమైన 6 వేల రాతప్రతుల్ని సేకరించి, తన సొంత భవనం దివాన్ దేవిడీలో భద్రపరిచాడు. ఇందులోనే 'పుల్లీఖానా' (సౌత్ ఇండియన్ సెక్షన్ ఆఫ్ దివాన్ దేవిడీ) అనే విభాగాన్ని ఏర్పాటు చేశాడు. గోల్కొండకు సమీపంలోని కుతుబ్ షాహీ సమాధులను పరిరక్షించాడు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జి.బి. బెంజోని చెక్కిన 'ముసుగు వేసు కున్న సుందరి' పాలరాయి శిల్పాన్ని 1876లో సేకరించాడు. ఇది ప్రస్తుతం సాలార్‌జంగ్ మ్యూజియం ప్రదర్శనలో ఉంది.

హైదరాబాద్ సంస్థానంలో 30 ఏళ్ల పాటు దివాన్‌గా పని చేసిన సాలార్‌జంగ్ 54 ఏళ్ల వయసులో ఫిబ్రవరి 8, 1883లో కలరా వ్యాధి సోకి మరణించాడు. ఇతని సమాధి పాతబస్తీలోని 'డయిరా మీర్ మోమిన్' శ్మశానంలో ఉంది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. సాలార్‌జంగ్-I హైదరాబాదు రాష్ట్ర 'దివాన్'గా (ప్రధానమంత్రి) ఎన్ని సంవత్సరాలు పదవిని అలంకరించాడు?
   ఎ) 15 సంవత్సరాలు  బి) 5 సంవత్సరాలు
   సి) 30 సంవత్సరాలు  డి) 10 సంవత్సరాలు
2. హైదరాబాదులో మొట్టమొదటి ఆంగ్ల పాఠశాలలు 'మదర్సా-అలియా'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   ఎ) 1873  బి) 1853  సి) 1857  డి) 1880
3. నిజాం రాష్ట్రంలో 'బోర్డు ఆఫ్ రెవెన్యూ' ఏ సంవత్సరంలో ఏర్పాటయింది?
   ఎ) 1860  బి) 1863  సి) 1864  డి) 1800
4. నిజాం రాష్ట్రంలో రాజభాష ఏది?
   ఎ) ఉర్దూ  బి) అరబ్బీ  సి) పారశీకం  డి) హిందీ
5. ఎంతమంది నిజాంల వద్ద సాలార్‌జంగ్-I ప్రధానమంత్రిగా పని చేశాడు?
   ఎ) ఒకరు  బి) ఇద్దరు
   సి) ముగ్గురు  డి) నలుగురు
6. ఏ నిజాం నవాబు కాలంలో హైదరాబాదు 'కోఠీ'లోని బ్రిటిషు రెసిడెన్సీపై దాడి జరిగింది?
   ఎ) అఫ్జల్ ఉద్దౌలా  బి) నాసీరుద్దౌలా
   సి) మీర్ మహబూబ్ అలీఖాన్
   డి) మీర్ ఉస్మాన్ అలీఖాన్
7. 1857 సిపాయిల తిరుగుబాటు ఉద్యమం కాలంలో ఢిల్లీ సింహాసనాన్ని ఈయన అధిష్టించాడు?
   ఎ) ఔరంగజేబు  బి) బహదూర్ షా
   సి) షాజహాన్  డి) అక్బర్ షా
8. సాలార్‌జంగ్-ఐకి బ్రిటిషువారు 'నైట్ గ్రాండ్ కమాండర్ ఆఫ్ ద స్టార్ ఆఫ్ ఇండియా' అనే బిరుదును ఏ సంవత్సరంలో ప్రధానం చేశారు?
   ఎ) 1871  బి) 1869  సి) 1853  డి) 1802
9. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సాలార్‌జంగ్ మ్యూజియంలో ఉన్న ముసుకు వేసుకున్న 'రెబెక్కా' పాలరాయి శిల్పాన్ని 1876లో ఏ సాలార్‌జంగ్, సేకరించాడు?
   ఎ) మీరాలం బహద్దూర్  బి) లాయిక్ అలీఖాన్
   సి) సాలార్‌జంగ్-I  డి) సాలార్‌జంగ్-III
10. 1857లో హైదరాబాదు రెసిడెన్సీపై రొహిల్లాలు దాడి చేసిన కాలంలో బ్రిటిషు రెసిడెంటు ఎవరు?
    ఎ) జాన్ 'లా'  బి) రాబర్టు తోర్న్‌హిల్
    సి) జార్జ్ అలెగ్జాండర్ బుష్ బై  డి) కర్నల్ డేవిడ్‌సన్
11. హైదరాబాదు నిజాం రాజ్యంలో.. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడానికి మొట్టమొదటి 'సెంట్రల్ గవర్నమెంటు ట్రెజరీ'ని ఎవరు స్థాపించారు?
    ఎ) సాలార్‌జంగ్-ఐ (తురాబ్ అలీఖాన్)
    బి) మహబూబ్ అలీఖాన్
    సి) మీర్ ఉస్మాన్ అలీఖాన్  డి) మీ లాయక్ అలీఖాన్
12. విక్టోరియా మహారాణీ 'కైసర్ హింద్' అనే బిరుదును ఏ సంవత్సరంలో పొందింది?
    ఎ) 1857  బి) 1864  సి) 1883  డి) 1877
13. జూలై 17, 1857 'రొహిల్లాలు' (ఆఫ్ఘన్‌లు) హైదరాబాదు 'బ్రిటిషు

SAKSHI

**రెసిడెన్సీపై' దాడికి నాయకత్వం వహించిదెవరు?**

ఎ) బహదూర్‌యార్ జంగ్

బి) తుర్రేబాజ్‌ఖాన్–అల్లాఉద్దీన్‌లు

సి) కాశిం రజ్వీ    డి) సైఫ్ జంగ్

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | C | A | C | A | C | A | B | A | C | D | A | D | B |

SAKSHI

సాలార్‌జంగ్ కుటుంబీకులు గొప్ప మేధావులు పరిపాలనాదక్షులు. రాజకీయ దురంధరులు. సాంస్కృతిక వారసత్వానికి ప్రతినిధులు. హైదరాబాద్ రాష్ట్ర నిర్మాణంలో, పరిపాలనా ఆర్థిక సంస్కరణలు చేయడంలో ప్రధానపాత్ర వహించాయి. భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న సాలార్‌జంగ్ కుటుంబీకులు– 'అలీ జమాన్‌ఖాన్–ఘయూర్ జంగ్ షేక్ ఓవైసీ–ఇ–ఖరానీ(మదీనా) అరేబియాలోని మక్కా నుంచి క్రీ.శ. 17వ శతాబ్దంలో భారతదేశానికి వలస వచ్చారు. కొంతకాలం బీజాపూర్ 'రెండో అలీ ఆదిల్ షా(1656–72) కాలంలో వారి వద్ద సుబేదార్లుగా పనిచేశారు. తర్వాత ఢిల్లీ మొగలుల వద్ద చేరారు. కాలక్రమంగా వీరు 'నిజాం–ఉల్–ముల్క్ అసఫ్ జా–ఐ' కాలంలోనే దక్కను హైదరాబాద్‌కు వచ్చి, అసఫ్ జా–I వద్ద సుబేదార్లుగా పనిచేశారు. గొప్ప పరిపాలనాదక్షుడిగా పేరు పొందారు. హైదరాబాద్ 'నిజాం నవాబుల వద్ద అయిదుగురు 'సాలార్‌జంగ్'లు ప్రధానమంత్రులుగా పనిచేశారు. 'సాలార్‌జంగ్' అనే పేరు వీరి పూర్వీకుల నుంచి స్థిరపడింది. సిరాజ్–ఉల్–ముల్క్, మీరాలం బహ దూర్, తురాబ్ అలీఖాన్ (సాలార్‌జంగ్–I), లాయిక్ అలీఖాన్–II, యూసఫ్ అలీఖాన్ (సాలార్‌జంగ్–III), ప్రధానమంత్రులుగా హైదరాబాద్ నిజాంల వద్ద పనిచేసి వారి రాజకీయ సత్తాను చాటుకున్నారు.

ఈ నేపథ్యంలో 'సర్ సాలార్‌జంగ్ ది గ్రేట్' I, మీర్ తురాబ్ అలీఖాన్ ప్రధానమంత్రిగా (దివాన్) ప్రవేశపెట్టిన పరిపాలనా ఆర్థిక సంస్కరణల గురించి సంక్షిప్తంగా తెలుసుకుందాం.

'సర్ సాలార్‌జంగ్ ద గ్రేట్' పూర్తి పేరు 'నవాబ్ మీర్ తురాబ్ అలీఖాన్ షుజా ఉద్దౌలా 'ముక్తార్–ఉల్–ముల్క్', మీర్ మహమ్మద్ అలీఖాన్ కొడుకు. జనవరి, 2, 1829లో జన్మించారు. పారశీక–అరబ్బీ భాషలలో నిష్ణాతుడు. నిజాం నాసీరుద్దౌలా (నాలుగో నిజాం) కాలంలో 1853లో సాలార్‌జంగ్–I (తురాబ్ అలీఖాన్) ప్రధాన మంత్రి (దివాన్) పదవిని చేపట్టాడు. అప్పటి హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంటు– కల్నల్ 'లొ' పని చేశాడు. సాలార్‌జంగ్–I 1853 నుంచి 1883 వరకు నాసీరుద్దౌలా, అఫ్జల్‌ద్దౌలా, మీర్ మహబూబ్ అలీఖాన్‌ల వద్ద 30 సంవత్సరాలుపాటు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 1853– 1883 మధ్యకాలం హైద్రాబాదు చరిత్రను సాలార్‌జంగ్–I చరిత్రని చెప్పుకోవచ్చు. ఇతనికి 'ముక్తార్–ఉల్–ముల్క్' అనే బిరుదు కూడా ఉంది. భారతదేశ చరిత్రలో దక్కను హైదరాబాద్ రాష్ట్రం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. మధ్యయుగ భారతదేశ హైదరాబాద్‌ను ఆధునిక యుగ హైదరాబాద్‌గా మార్చిన ఘనత సర్ సాలార్ జంగ్ ది గ్రేట్–Iకే చెందుతుంది. నిజాం రాజ్యాభివృద్ధికి విశేషమైన కృషి చేశాడు. నిజాం నవాబుకు విధేయుడుగా ఉంటూ, తాను అనుకున్న పనిని బ్రిటిష్ రెసిడెంట్ల సహాయంతో అనేక ఆర్థిక పరిపాలనా సంస్కరణలు చేపట్టాడు. తాను ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం బ్రిటిష్ వారితో స్నేహ సంబంధాలు నెలకొల్పాడు.

## సాలార్‌జంగ్–I ప్రధానమంత్రిగా నియమించబడే నాటికి నిజాం రాష్ట్ర పరిస్థితులు

సాలార్‌జంగ్–I తురాబ్ అలీఖాన్ 'దివాన్'గా వచ్చేనాటికి హైదరాబాద్ రాష్ట్ర పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. నిజాం రాజ్య రాజకీయ వ్యవస్థ, ల్యాండ్ రికార్డులు అన్నీ 'దఫ్తరీమాల్' వంటి కార్యాలయాలు చేతిలో ఉండేవి. సైన్యానికి జీతాలు 'సిరస్థదార్లు' ద్వారా చెల్లించేవారు. ఈ 'దఫ్తదార్లు' భూమిని కాంట్రాక్టు పద్ధతిలో తాలూక్ దార్లకు ఇచ్చేవారు. సకాలంలో పన్నులు ఖజానాకు చేరేవి కావు. హైదరాబాద్ నిజాం రాష్ట్ర రైతుల భూములకు సరైన సర్వే సెటిల్‌మెంట్లు లేవు. దీంతో భూమిశిస్తు వసూలు చేయడానికి ఒక పద్ధతి అంటూ లేకుండా పోయింది. అధికారులపై అజమాయిషీ లేకపోవడంతో నిధులు దుర్వినియోగం అయ్యాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధిగమించడానికి బ్యాంకర్ల వద్ద నుంచి నిజాం.. అధిక వడ్డీలకు డబ్బు తెచ్చేవారు. బ్యాంకర్లకు సకాలంలో అప్పు చెల్లించకపోవడంతో భూమిని తనఖా పెట్టేవారు. రైతులు సకాలంలో పన్నులు చెల్లించకపోతే, బ్యాంకర్లు, పఠానులు–అరబ్బులు ద్వారా వసూలు చేసేవారు. ఆ కాలంలో పఠానులు–అరబ్బులు సొంత ఆర్మీలను ఏర్పాటు చేసుకొన్నారు.

నిజాం నవాబు సైన్యాలకు, మున్సబ్‌దార్లకు, తన సొంత బంధువులకు జీతాలు అందేవి కావు. దాని ఫలితంగా స్థానిక షావుకార్ల వద్ద నుంచి అధిక వడ్డీకి అప్పులు తేవలసి వచ్చింది. నిజాం రాజ్య రెవెన్యూ అంతా 'అరబ్ జమేదార్లు' చేతిలో ఉండేది. బ్రిటిష్ వారి ఆధీనంలో బీరార్, రాయచూర్, ఉస్మానాబాద్ వంటి ప్రాంతాలుండటం వల్ల రాష్ట్ర ఖజానాకు రావలసిన డబ్బు అంతా నిలిచిపోయింది. పన్నులు తగ్గిపోయాయి. ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యింది. సర్కారు దివాలా తీసింది. పన్నులు చెల్లించని రైతుల భూమిని జిల్లాలలోని తాలూక్‌దార్లకు అప్పగించేవారు. వారు తిరిగి ఆ భూమిని 'గుత్తేదార్లకు'(కాంట్రాక్టర్లకు) ఇచ్చేవారు. తత్ఫలితంగా పన్నులు వసూలుకు ఇటు తాలూక్ దార్లు, అటు గుత్తేదార్లు బాధ్యత తీసుకోలేదు. రైతులను వారు పీడించేవారు. న్యాయశాఖలు, పోలీసు వ్యవస్థ లేదు. 'భూమిశిస్తు' అంచనాలు రైతుల భూమిమీద ఉండేది కాదు. గ్రామాల్ని మొత్తంగా తీసుకొని శిస్తులు అమలు చేసేవారు. 'తక్‌దమా' పద్ధతిలో రైతు సాగుచేసే భూమిలో సగం పంటను పన్నుగా చెల్లించాలి. ఇంకొక పద్ధతి 'బత్తాయ్' ఉండేది. దీనిప్రకారం రైతు వస్తు

SAKSHI

రూపంలో పన్ను చెల్లించాలి. శిస్తు అంచనా వేసేవరకూ రైతు భూమిని సాగు చేయకూడదు. ఎప్పటికప్పుడు రైతులపై పన్నులు వేసేవారు. దీంతో రైతు బానిసగా మిగిలాడు. భూములకు నీటిసరఫరా చేసే పాత కాలువలన్నీ పాడయ్యాయి. ప్రభుత్వంగానీ, తాలూక్‌దార్లు గానీ మరా మత్తులు చేసేవారు కాదు.

ఇటువంటి పరిస్థితుల్లో సాలార్‌జంగ్ అనేక పరిపాలనా ఆర్థిక సంస్కరణలు నిజాం రాష్ట్రంలో చేపట్టాడు. ముందుగా పరిపాలనా ఆర్థిక విషయాలపై దృష్టిసారించాడు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఉన్నత స్థితికి తీసుకురావాలని కలలు కన్నాడు. సాలార్‌జంగ్ మొగలుల పరిపాలనా విధానాన్ని అనుసరించలేదు. నిజాం బ్రిటిష్ రెసిడెంటుల సహాయ సహకారాలతో సంస్కరణలను కఠినంగా అమలుపరిచారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. సాలార్‌జంగ్-I పూర్వీకులు ఏ దేశం నుంచి భారతదేశానికి వలస వచ్చారు?**

ఎ) అరేబియా బి) ఇరాన్

సి) అఫ్ఘనిస్తాన్ డి) ఇటలీ

**2. 1853 నుంచి 1883 వరకు ఈయన 'దివాన్ ఆఫ్ హైదరాబాద్'గా పని చేశాడు?**

ఎ) మీరాలం బహదూర్ బి) సిరాజ్-ఉల్‌ముల్క్

సి) మీర్ తురాబ్ అలీఖాన్ డి) రాజా చందూలాల్

**3. ఏ నిజాం కాలంలో సాలార్‌జంగ్-I (మీర్ తురాబ్ అలీఖాన్) మొదటి ప్రధానమంత్రి పదవిని అలంకరించాడు?**

ఎ) నిజాం అలీఖాన్ బి) ఉస్మాన్ అలీఖాన్

సి) సికిందర్ జా డి) నాసీరుద్దౌలా

**4. 'ముక్తార్-ఉల్-ముల్క్' అనే బిరుదు ఏ సాలార్‌జంగ్‌కు ఉంది?**

ఎ)మీర్ యూసఫ్ అలీఖాన్ సాలార్‌జంగ్-III

బి) లాయిక్ అలీఖాన్ రెండవ సాలార్‌జంగ్

సి) సిరాజ్ ఉల్-ముల్క్

డి) మీర్ తురాబ్ అలీఖాన్

**5. 'నిజాం నాసీరుద్దౌలా' కాలంలో 1853లో హైదరాబాద్‌లో ఈయన బ్రిటిష్ రెసిడెంటుగా పని చేశాడు?**

ఎ) కర్నల్ 'లా' బి) కర్నల్ డేవిడిసన్

సి) కిర్కు ప్యాట్రిక్కు డి) జేమ్సు వా హెచ్

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| | A | C | D | D | A |

SAKSHI